మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట

# ఉపాధి హామీ పేరును కొనసాగించాలి

**పేద కూలీల హక్కులను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు డా. చిక్కుడు వంశీకృష్ణ**

**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త :** స్థానికంగా ఉపాధి కల్పించేందుకు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం కూలీలకు స్థానికంగా వంద రోజుల ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు చేయడం జరిగిందని తమిళనాడు ఏఐసిసి పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షుడు,నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని తాడూరు గ్రామం లో ఉపాధి కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేంద్రంలో పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వం ఉపాధి కూలీల హక్కులను కాలరాస్తు తీసుకున్న బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీ జాతీయ - మిగతా4లో..



తాడురులో మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ



జెండా ఆవిష్కరనలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

## జీ రామ్ జీ పథకంతో నూతన సంస్కరణలు

**అవినీతికి తావులేకుండా చర్యలు**

**అపోహలు సృష్టిస్తున్న కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి**

**బీజేపీ జాతీయఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**జడ్చర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** గతంలో ఉపాధి హామీ పథకంలో ఉన్న లోటుపాట్ల ను సవరించి, అవినీతికి తావు లేకుండా నూతన సంస్కరణలతో జి రామ్ జి పథకానికి శ్రీకారం చుట్టినట్లు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గోప్లాపూర్, లింగంపేట గ్రామలలో నూతనంగా నిర్మించిన బీజేపీ జెండా గద్దెను ప్రారంభించి భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ జీ రామ్ జీ పథకం విశిష్టత, నూతన సంస్కరణల అనంతరం రైతు కూలీలకు, పేదలకు కలిగే ప్రయోజనాలను -మిగతా4లో..



అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

## ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలి

**-16వ జాతీయ ఓటరు దినోత్సవంలో నా భారత్-నా ఓటు"**

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ అన్ని విభాగాల ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో నా భారత్–నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం ఓటరు నమోదు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ రవి నాయక్, డిఇఓ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్

## నీళ్లు సక్రమంగా వస్తున్నాయా.!

**వాటర్ ట్యాంకులను శుద్ధి చేస్తున్నారా**

**రాంకొండ గుట్ట మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను**

**సందర్శించిన కలెక్టర్ విజయేంద్ర బోయి**

**తాగునీటి సమస్య తలెత్తకుండా**

**చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 23 ప్రభాతవార్త :** వేసవి కాలం సమీస్తుండడంతో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి -మిగతా4లో..



# కొత్తపల్లి టు రాజధాని..

- రాత్రికి రాత్రే తరలిస్తున్న ఇసుక మాఫియా
- పక్కాగా ప్లాన్ తో రవాణ
- అధికారుల అండ దండలు పుష్కలం
- అసలు సూత్రధారులు ఎవరు..?

**జడ్చర్ల, జనవరి 23, ప్రభాతవార్త :** ఇసుకకు సహజంగానే హైదరాబాద్‌లో చాలా డిమాండ్ ఉంటుంది. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు అక్రమార్కులు ఇసుకను హైదరాబాదుకు అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారుల అండదండలే కాదు అధికార పార్టీ నాయకుల ఆశీస్సులు కూడా తమకు పుష్కలంగా ఉన్నాయంటూ దర్జాగా దోచేస్తున్నారు. మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి నుంచి హైదరాబాద్కు టిప్పర్ల ద్వారా ఇసుకను దర్జాగా రవాణా చేస్తున్నారు. అర్ధరాత్రి నుంచి తెల్లారేసరికి అంతా సర్దేస్తున్నారు.

**కొత్తపల్లి నుంచే...**

మిడ్జిల్ మండలంలోని కొత్తప ల్లిలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇసుకను రవాణా చేయడానికి గతంలో అనుమతి ఇచ్చింది. ఇదే అదనుగా భావించిన కొందరు ఇసుక అక్రమార్కులు రంగం లోకి దిగారు. అధికారులనే కాదు స్థానిక నాయకులను ప్రశ్నించిన వారి అందరి నోళ్ళు మూయిం చి ఏకంగా రాజధానికి బాటలు వేశారు. పేరుకే ఇందిరమ్మ ఇండ్ల అనుమతి.. ఇసుక అంతా హైదరాబాద్ కే. కొత్తపల్లిలో ఇసుక టిప్పర్ స్టార్ట్ అయింది అంటే హైదరాబాద్ లేదా తాము అనుకున్న ప్రాంతానికి చేరే దాకా పక్కా ప్రణాళికతో సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని తరలిస్తున్నారు. కొత్త పల్లి వాగు నుండి అక్రమ ఇసుక తరలించేందుకు ఇసుక మాఫియా వాగులో డంప్ చేసుకొని టిప్పర్లను చేసుకుంటున్నారు. రాత్రికి రాత్రే తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇసుక మాఫియా పదుల సంఖ్యలో టిప్పర్లకు అక్కడికి చేరుకుంటున్నాయి. ఇంత జరుగుతున్నా ఇటు పోలీసులకు, అటు రెవెన్యూ అధికారులకు తెలియదా అంటే.. అంతా తెలిసే వ్యవహారం నడుస్తుందని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఇసుక రవాణా ఇంత దర్జాగా సాగుతుంది అంటే రాజకీయ నాయకుల అండదండలు లేకుండా అసాధ్యం అని అసలు సూత్రధారులు ఎవరు అని పట్టణంలో చర్చనీయాంశం అయింది. ప్రధానంగా జడ్చర్లకు చెందిన యువ నాయకుల "హస్తం " ఉందంటూ చర్చించుకుంటున్నారు.



# జోగుళాంబ అమ్మవారి నిజరూప దర్శనం

**భక్తులతో కిటకిటలాడిన అలంపూర్ పుణ్యక్షేత్రం**



కలశాలకు పూజలు చేస్తున్న అర్చకులు



**అలంపూర్ జనవరి 23, ప్రభాతవార్త:** అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి అమ్మవారి నిజరూప దర్శనంతో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శుక్రవారం అంగరంగ వైభవంగా అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. అలంపూర్ పుణ్యక్షేత్రంలోని అష్టాదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన జోగులాంబ దేవి అమ్మవారిని దర్శించుకునే విధంగా ఆలయ ఈవో దీప్తి రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు. అలంపూర్‌తోపాటు వివిధ గ్రామాల నుండి కలశాలతో పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడంతో పుణ్యక్షేత్రం భక్తులతో కిటకిటలాడింది. జోగులాంబ శివ సేవ సమితి ఆధ్వర్యంలో అమ్మవారి నిజరూప దర్శనానికి ప్రతి సంవత్సరం జోగులాంబ సేవా సమితి అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కలశాలను తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించడం ఆనవాయితీ. ఏటా తుంగభద్ర నది బ్రిడ్జి సమీపంలోని గంట శివాలయం నుండి ఊరేగింపుగా క్షేత్రానికి తీసుకురావడం సంతోషంగా ఉందని చెబుతున్నారు. అలంపూర్ సీఐ రవిబాబు, ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# పదేండ్లు ఆత్మకూరును పట్టించుకోలె..

- రూ.175 కోట్లతో అభివృద్ధి పనులు
- ఆత్మకూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా
- మంత్రి వాకిటి శ్రీహరి

**ఆత్మకూర్ జనవరి 23, ప్రభాతవార్త:** నియోజకవర్గం భాగంగా పూర్వ వైభవం కోల్పోయిన ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పరిచేందుకు అన్ని రకాలుగా కట్టుబడి ఉన్నానని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం రోజు పట్టణ సమీపంలోని పరమేశ్వర స్వామి చెరువు కట్ట వెడల్పు పనుల నిమిత్తం భూమి పూజ నిర్వహించి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పరచకుండా కదా పది సంవత్సరాలుగా పాలకులు నిర్లక్ష్యం చేశారని తాను అధికారం చేపట్టిన వెంటనే ఆత్మకూర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు పోరాడుతున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. ఇప్పటికే కేవలం ఆత్మకూరు పట్టణానికి దాదాపు రూ.175 కోట్ల నిధులు వెచ్చించి కృష్ణానదిపై నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు, ఆత్మకూరు పట్టణ సమీపంలో 50పడకల ఆసుపత్రి భవనం పట్టణంలోని పది మున్సిపాలిటీ వార్డులలో సిసి రోడ్లు, గృహకల్ప నిర్మాణాల కోసం రూ.15 కోట్ల నిధులు వెచ్చించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆత్మకూరు చిరకాల కోరిక అయినా రెవెన్యూ డివిజన్‌ని సాధించేవరకు తాను విశ్రమించబోనని ఎందుకు ప్రతిపక్షాల సహాయ సహకారాలు కూడా తోడ్పాటు అందిం చేస్తాయని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. గత నెలలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన విధంగానే రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో సైతం ఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రజలు సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఆత్మకూర్ పరమేశ్వర స్వామి చెరువు కట్ట వెడల్పు పనుల మూలంగా రహదారులు విశాలంగా మారడమే కాకుండా ఆత్మకూరు, వనపర్తి పట్టణానికి వాహనాల రద్దీ తట్టుకునే విధంగా రోడ్డు నిర్మాణ పనులను చేపట్టనున్నట్లుగా ఆయన తెలిపారు. తాను నిరంతరం మొత్తం నియోజకవర్గ అభివృద్ధి కోసం శ్రమిస్తుంటే ప్రతిపక్ష నేతలు మాత్రం కేవలం ప్రశ్న ద్వారా కాలయాపన చేస్తూ ప్రజా ప్రభుత్వంపై ప్రతిచర్లడమే పనిగా పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి పట్టం కట్టి ప్రతిపక్ష నాయకులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరమేశ్వర స్వామి చెరువు కట్ట వెడల్పులను ప్రారంభించేందుకు రాష్ట్ర మంత్రి దారుణ నేపథ్యంలో వనపర్తి డిఎస్పీ ఆత్మకూరు సిఐ తదితరులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా ప్రయాణికులకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా చర్యలు చేపట్టడం విశేషం... ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్, మక్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు యాదవ్, ఆత్మకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మనువర్ధన్ రెడ్డి, గాలి పంపు శ్రీనివాసులు, బుచ్చన్న, గడ్డమీది అశోక్, వెంకట నరసింహారావు తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహిస్తున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

# కూలీల ఆటో బోల్తా..

**మహిళ మృతి, ముగ్గురి పరిస్థితి విషమం**

**మహబూబ్‌పగర్ ఎంపీ అరుణమ్మ ఆరా**





ప్రమాదం జరిగిన దృశ్యం (ఇన్‌సెట్లో ) బోటేమ్మ (ఫైల్)

**ధన్వాడ, జనవరి 23 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో జరిగిన ఆటో ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భోటేమ్మ (45) జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. ధన్వాడ మండలంలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో కూలీలతో మరికల్ మండలం అప్పంపల్లికి వెళ్తున్న ఆటో ఒక్కసారిగా పంది అడ్డం రావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. ఆటోలో మొత్తం 20మంది కూలీలు ఉండగా, 10మంది గాయపడ్డారు. వీరిలో బొటేమ్మ, మంజుల, స్వాతి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని మెరుగైన చికిత్స కోసం నారాయణపేట జనరల్ ఆసుపత్రికి - మిగతా4లో..

# ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలి

- విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలక మలుపు
- 25 ఏళ్లు కష్టపడితే చదివితే 75 ఏళ్లు సంతోషమైన జీవితం
- తల్లిదండ్రులు అధ్యాపకుల ఆత్మీయ సమావేశం హాజరైన ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల జనవరి23,ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల కాలేజీలో తల్లిదండ్రుల అధ్యాపకులు ఆత్మీయ సమావేశాని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలన చేశారు.అనంతరం నూతన డిజిటల్ క్లాస్ రూమ్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.గత సంవత్సరం కళాశాలలో ఉత్తీర్ణత సాధించిన ప్రథమ ద్వితీయ స్థానాలను గెలుపొందిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి తల్లిదండ్రులకు విద్యార్థులకు సన్మానం నిర్వహించారు.ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో ఈ సంవత్సరంలో ప్రవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులు 74 మా కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కళాశాలలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లెక్చరర్లు సబ్జెక్టులను వివరించడం జరుగుతుందనీ, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు యోగా, ఆటలపైన కూడా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కూడా గద్వాల ప్రాంతం విద్యారంగంలో అభివృద్ధి చెందాలని గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా మన ప్రాంతంలోని డిగ్రీ కళాశాలను అదేవిధంగా మెడికల్ కాలేజీలను నర్సింగ్ కాలేజీలను, గురుకుల పాఠశాలలను తీసుకురావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి ఒక్క విద్యార్థి చదువుకోవాలని చదువుతుంటేనే భవిష్యత్తులో ప్రతి ఒక్కరు - మిగతా4లో..





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే (ఇన్‌సెట్లో) హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

## ఇంటర్ ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలి

**సమయం వృథా చేయ వద్దు**

**ఉన్నత లక్ష్యానికి పేదరికం,ఆర్థిక పరిస్థితి అడ్డు కాదు**

**పేరెంట్, టీచర్స్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జనవరి 23 ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పబ్లిక్‌పరీక్షలలో బాగా చదివి ఉత్తీర్ణతాశాతం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహిం చిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పి.టి.ఎం)లో ముఖ్య అతిథిగా పాల్గొంటూ, విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ - మిగతా4లో..

## ఘనంగా ఓటర్ల దినోత్సవం



తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అద్దంకి సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య విలువలతో కూడుకున్న ప్రాముఖ్యత పట్ల ఆమె వివరించారు. అదేవిధంగా పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూర్‌లో ఆ పాఠశాలల హెచ్ఎంలు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు ఆధ్వర్యంలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు పాత్ర పై ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి విలువైన హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటును బాధ్యతాయుతంగా ఓటు వేయడం ద్వారా దేశ భవిష్యత్తుకు నిర్మాతలు గా నిలుస్తారన్నారు. విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నంత వరకు తీసుకోవాల్సిన బాధ్యతల పట్ల అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో అవగాహన పెంచుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేశారని తహసీల్దార్‌ను అద్దంకి సునీత ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి సునీత, ఎస్ఐ వెంకట్ రెడ్డి, మండల సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం నాయక్, జిపిఓ లు శంకర్, సతీష్, రమేష్, ఆంజనేయులు, ఉమ, కవిత, రెవెన్యూ సిబ్బంది రమణమ్మ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగకు రికార్డు స్థాయిలో గిట్టుబాటు ధర

**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెట్ కమిటీ అచ్చంపేటలో శుక్రవారం వేరుశనగ పంటకు రికార్డు స్థాయిలో రూ.10 వేల 117 గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్‌లు తెలిపారు. అచ్చంపేట పట్టణంలో మార్కెట్ ఏర్పాటు జరిగి దాదాపు 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ రికార్డు స్థాయిలో వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర కల్పించడం హర్షించదగ్గ విషయమని, ఇలా రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో రైతు కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పనిచేస్తున్నారని అన్నారు. రైతు బాగోగుల కోసమే ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు మార్కెట్ పండించిన పంటను రైతులు శుద్ధి చేసుకుని నాణ్యమైన గింజలను తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కార్యదర్శి నరసింహులు, మార్కెట్ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



వసంత పంచమి వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు

**నవాబుపేట, జనవరి 23 ప్రభాతవార్త :** జిల్లావ్యాప్తంగా పట్టణాలు, మండలాలు, గ్రామాలు విద్యాలయాల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సరస్వతి దేవి విగ్రహానికి అర్చనలు అభిషేకాలు చేశారు. చిన్నారులకు పలకలు పంపిణీ చేసి, ఉపాధ్యాయులతో అక్షరాభ్యాసం చేయించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం శివశక్తినగర్ శివారులో ఉన్న ఢిల్లీ ఒలంపియాడ్ స్కూల్లో వసంతపంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. శ్రీ పంచమిగా జ్ఞానం, విద్య, కళల దేవత అయిన సరస్వతిదేవిని ఆరాధించారు.. కరస్పాండెంట్ డా. శోభనాదేవి ఆధ్వర్యంలో సంగీత, నృత్య, సాహిత్యాలకు మూలమైన సరస్వతిదేవిని నృత్యాలతో స్తుతిస్తూ పూజలు యజ్ఞం నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యతోనే ప్రగతి సాధ్యమని తెలిపారు. సాధారణ మనిషి జ్ఞానిగా, మహర్షిగా, బ్రహ్మర్షిగా ఎదుగుతారన్నారు. వసంత పంచమి పండగ మాత్రమే కాదని విద్య, వాక్కు, జ్ఞానానికి అంకితమైన మహాపర్వదినం అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఢిల్లీ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, పీఈటీ సామ్యూల్ భాస్కర్, యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెరగాలి



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

**చిన్న చింతకుంట, జనవరి 23 ప్రభాతవార్త :** గ్రామస్థాయిలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సీఎం కప్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో కస్తూర్బా గాంధీ పాఠశాలతో పాటు 8 గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు గ్రామస్థాయి క్రీడ పోటీలలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడమే కాకుండా ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో చక్కటి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఈనెల 28న క్రీడా పోటీలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ఎంఈఓ మురళీకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ భూలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాకేష్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పిఈటి లు పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



ఓటు హక్కు సద్వినియోగంపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

**గద్వాల జనవరి 23, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్‌గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్వీప్ నోడల్ అధికారి రమేష్ బాబు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్యదేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బానిసత్వం వద్దు.. బీసీల కులాల ఐక్యత ముద్దు



ఐక్యత చాటుతున్న బిసి నాయకులు

**బాలానగర్, జనవరి 23 ప్రభాతవార్త :** బీసీల హక్కుల సాధన, సామాజిక సాధికారత లక్ష్యంగా మండలంలో శుక్రవారం బీసీ ఐక్యవేదిక ఏర్పాటు చేశారు. శుక్రవారం బాలానగర్ మండలంలోని జనార్ధన్ మినీ ఫంక్షన్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు, రాజకీయ విభేదాలను పక్కన పెట్టి సామాజిక ప్రయోజనాల కోసం ఏకమయ్యారు. బీసీ కులాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సవాళ్లు, రాజకీయంగా దక్కాల్సిన ప్రాధాన్యతపై ఈ వేదిక పోరాడుతుందన్నారు. బీసీల ఐక్యతతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మండల స్థాయిలో బీసీల సమస్యలపై నిరంతర చర్చలు జరపాలని, ప్రతి గ్రామంలో బీసీ గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి బీసీల ఐక్యత, దాని ఆవశ్యకతను ప్రతి బీసీకి తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు బీసీ నాయకులు "రాజకీయాలు ఎన్నికల వరకేనని, బీసీల హక్కుల విషయంలో మనమంతా ఒక్కటే" అని స్పష్టం చేశారు. మండలంలోని ప్రతి బీసీ బిడ్డకు న్యాయం జరిగేలా చూడటమే ఈ ఐక్యవేదిక ప్రధాన విధి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### రేటినోపతి వ్యాధివల్ల దృష్టి కోల్పోయే ప్రమాదం : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



పరీక్షలు చేయించుకుంటున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, జనవరి 23 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో వైద్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ దృష్టి కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మధుమేహం వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలోని 14వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రేటినోపతి ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య శాఖ ద్వారా మిషన్ మధుమేహం 100 రోజుల కార్యక్రమం ద్వారా 30 సంవత్సరాల వయస్సు పైబడిన 3 లక్షల ఆరువేల మందికి ఉచిత మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి 19643 మంది వనపర్తి జిల్లాలో మధుమేహం వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినోపతి వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందని, ఈ వ్యాధి దీర్ఘకాలంలో కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈవ్యాధిని గుర్తించాలంటే పెద్ద పెద్ద కంటి ఆసుపత్రుల్లో మాత్రమే గుర్తించేందుకు అవసరమైన మిషన్లు ఉంటాయని కానీ ఫండస్కోపి ఎఐ సాంకేతికతతో కొత్తగా వచ్చిన మిషన్ ద్వారా గ్రామాల్లో సైతం రేటినోపతి వ్యాధిని గుర్తించవచ్చన్నారు. ఎంత ముందుగా వ్యాధిని గుర్తిస్తే అంత సులువుగా వ్యాధి బారినుండి బయటపడొచ్చన్నారు. అందుకే వనపర్తి జిల్లాలో ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులకు గ్రామాలు, మున్సిపాలిటీల్లో 100 రోజుల దృష్టి కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 6007 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 385 మందికి రేటినోపతి, 9 మందికి గ్లకోమా వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇందులో 341 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫాలో అప్ వైద్య చికిత్సలు అందిస్తుండగా 39 మందిని పెద్ద కంటి ఆసుపత్రులకు సిఫారసు చేసి వైద్యం చేయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య శాఖ ద్వారా మధుమేహం దృష్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులు దృష్టి వైద్య పరీక్షల బృందం తమ గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని మిషన్ మధుమేహం దృష్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సూచించారు. అంతకుముందు కలెక్టర్ కొత్తకోటలో కొత్తగా ప్రారంభించిన బస్తీ దవాఖానను, వికలాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.సాయినాథ్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామచంద్రరావు, డా. పరిమళ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు

# ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టాలి



సమావేశంలో అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న అధనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల జనవరి 23, ప్రభాతవార్త:** జమ్ములమ్మ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఈ నెల 27 నుంచి ప్రారంభమవుతున్న జమ్ములమ్మ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రతి మంగళ, శుక్ర వారాల్లో వేలాది సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, బారికేడ్లు ఏర్పాటు చేసి క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. భక్తులకు తాగునీటి ఏర్పాటు, మరుగుదొడ్లు, పరిశుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు, ట్రాఫిక్ నిర్వహణ, భద్రత, పార్కింగ్ ఏర్పాట్లుచేయాలని పోలీసుశాఖకు సూచించారు. ఎమర్జెన్సీ సేవలను అందుబాటులో ఉంచాలని, మెడికల్ క్యాంపులను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక బస్ షెల్టర్ ఏర్పాటు చేసి, అక్కడ మాత్రమే డ్రైవర్లు బస్సులు పార్క్ చేయాలని, రోడ్లపై పార్కింగ్ చేయకుండా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ఉన్న వైన్ షాపుల కారణంగా ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, కిందకు వేలాడే విద్యుత్ తీగలు ఉంటే వాటిని పైకి సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారికి సూచించారు. చెరువు కట్ట పైనుంచి జలాశయంలోకి భక్తులు వెళ్లకుండా నిరంతర పర్యవేక్షణ చేయించాలని, నీటి ప్రమాదాలు జరిగితే భక్తులను రక్షించడానికి గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ తరపున అవసరమైన భాషల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జమ్ములమ్మ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జమ్ములమ్మ ఆలయ ఈఓ పురేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారిని షకీలా భాను, గద్వాల తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఎక్సైజ్ అధికారి గణపతి రెడ్డి, సిఐ టంగుటూరి శ్రీను, విద్యుత్ శాఖ ఏఈ శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ త్యాగాలు ఆదర్శం : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

### జడ్చర్ల నేతాజీ చౌక్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



నేతాజీ చౌక్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల, జనవరి 23 ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య సమరంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ త్యాగాలు, దేశభక్తి, ధైర్యసాహసాలు ప్రతి భారతీయునికి ఆదర్శమని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌక్ వద్ద నిర్వహించిన జయంతి ఉత్సవాలలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నర్సింహులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న క్లాస్‌మేట్ సభ్యులు

### క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**జడ్చర్ల, జనవరి 23 ప్రభాతవార్త :** జడ్చర్ల క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో క్లాస్ మెట్ క్లబ్ జిల్లా అధ్యక్షులు జిపి ప్రవీణ్, జడ్చర్ల అధ్యక్షులు ప్రదీప్, సెక్రెటరీ కట్టా వెంకటేష్, పెద్దలు మహబూబ్ నగర్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పాలాది రామ్మోహన్, బండమీదిపల్లి సర్పంచ్ పాండు, బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

### రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి



భూమి పూజ నిర్వహిస్తున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

**అమరచింత జనవరి 23, ప్రభాతవార్త ;** అమరచింత పెద్ద చెరువును సుందరీకరణగా చేసి పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, నాగరాజు గౌడ్ తో కలిసి అమరచింత పెద్ద చెరువు సుందరీకరణ పనులకు మూడు కోట్ల నిధులతో చేపట్టనున్న భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, గత 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలనలో చెరువులను పట్టించుకోలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో రూ.3కోట్ల నిధులతో పెద్ద చెరువును సుందరికరణగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. అలాగే అమరచింత మండలంలోని రైతులకు లో వోల్టేజ్ విద్యుత్తు లేకుండా మూడు గ్రామాలను కలిపి ఒక విద్యుత్ సబ్స్టేషన్ నిర్మించడానికి ప్రయత్నిస్తున్నానని ఆయన తెలిపారు. అలాగే అమరచింత పట్టణంలోని దుంపైకుంటలో7 ఎకరాల ప్రభుత్వ భూమిలో నూతన కార్యాలయాలు ఏర్పాటు కోసం రూ.16 కోట్ల నిధులు మంజూరయ్యాయని త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అమరచింత పట్టణంలోని ఒక యూనియన్ బ్యాంక్ ఉండడం వల్ల ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని అమరచింతల నూతన బ్యాంకు తోపాటు రైతుల కోసం పిఎసిఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణ మాఫీ రూ.2 కోట్ల28 లక్షల చెక్కును రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి, వాకిటి శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, చేనేత ఏడి గోవిందయ్య, ఇరిగేషన్, మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులు, డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, మార్కెట్ డైరెక్టర్లు, విష్ణు, శ్యాం కుమార్, కమలాకర్ గౌడ్, దేవరకొండ మోహన్, రవికాంత్, టి. రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాకేష్ గౌడ్, హరీష్ నాయక్, హనుమంతు నాయక్, వీరేష్ గౌడ్, నరేష్ యాదవ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీ జమ్ములమ్మ, పరశురామ స్వామి

## దేవస్థానం హుండీ లెక్కింపు

**గద్వాల జనవరి 23, ప్రభాతవార్త :** దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకులు వెంకటేశ్వరి, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆర్.పురేందర్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ జమ్ములమ్మ, పరశురామ దేవాలయ హుండీ లెక్కింపు చేశారు. ఈ లెక్కింపులో యూనియన్ బ్యాంకు మేనేజర్ ,సిబ్బంది గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు. 85 రోజులకు గాను మొత్తం హుండీ ఆదాయం రూ.8,98,646 / అక్షరాల (ఎనిమిదిలక్షల తొంభై ఎనిమిది వేల ఆరు వందల నలభై ఆరు రూపాయలు) ఆదాయం వచ్చినదని అధికారులు తెలిపారు.

## వెల్టూర్ హైస్కూల్లో ఘనంగా వేడుకలు



చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని చదువుల తల్లి సరస్వతి మాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, సీనియర్ ఉపాధ్యాయులు రవి శేఖర్, వెంకటయ్య, చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ ,రాజేందర్ రెడ్డి, తయ్యబ్ అలీ, జంగయ్య, జ్యోతి తదితరులున్నారు.

## వెల్దండ సీఐగా రఘువీర్ రెడ్డి



**వెల్దండ, జనవరి 23 ప్రభాతవార్త:** వెల్దండ పోలీస్ సర్కిల్ వలయ అధికారిగా రఘువీర్ రెడ్డి సిఐ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన సీఐ విష్ణువర్ధన్ రెడ్డి హైదరాబాదుకు బదిలీ అయ్యారు. రఘువీర్ రెడ్డి నల్గొండ డిసిఆర్బి నుండి బదిలీపై వచ్చారు. బదిలీపై వెళ్తున్న విష్ణువర్ధన్ రెడ్డి, నూతన సిఐ రఘువీర్ రెడ్డిలకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎస్సై కురుమూర్తి పుష్పగుచ్ఛం అందించారు.

## అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం

**దేవరకద్ర, జనవరి 23 ప్రభాతవార్త:** వసంత పంచమి పురస్కరించుకొని పుట్టపల్లి గ్రామంలో అమ్మవారికి గ్రామ ప్రజల సమక్షంలో విశేషంగా పంచామృత సహిత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పుట్టపల్లి గ్రామంలో ప్రజలందరూ ఎల్లవేళలా సంపూర్ణ ఆయుష ఆరోగ్యాలను ప్రసాదించి, గ్రామాన్ని, మమ్ములను కాపాడాలని గ్రామ ప్రజల సంకల్పం మేరకు మఠం సురేష్ స్వామి, శివ స్వామి, ఆచార్యత్వమున శాస్త్రోక్తంగా పూజ నిర్వహించి, గ్రామ ప్రజలకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## ఆది బసవేశ్వర స్వామి ఆలయంలో వసంత పంచమి పూజలు

**శ్రీరంగాపూర్, జనవరి 23 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆదిబసవేశ్వర స్వామి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా స్వామివారికి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీ ఆది బసవేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ 20 సంవత్సరాలకు ఒకసారి వచ్చే వసంత పంచమి కనుక ఈ రోజు చాలా విశేషమైన రోజు ఎలాంటి కోరికలు కోరుకున్న నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి అమ్మవారికి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శివ స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ఆరా



**బాలానగర్, జనవరి 23 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం హెచ్ఎండిఏ అధికారులు విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభి వృద్ధి పనులపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రోడ్ల విస్తరణ, ఇతర ప్రజా ప్రయో జన పనులకు ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికా రులు, ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ వ్యాపార వేత్త గోపీనాథ్ బిజెపిలో చేరిక



గోపీనాథ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బిజెపి నాయకులు

**వనపర్తి, జనవరి 23 ప్రభాత వార్త:** వనపర్తి పట్టణంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం దిశగా మరో కీలక అడుగు పడింది. శుక్రవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిని మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో 13వ వార్డుకు చెందిన గోపీనాథ్ జువెలర్స్ అధినేత కొండోజు గోపీనాథ్ ఆచార్య భారతీయ జనతా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, సబిరెడ్డి వెంకటరెడ్డిల సమక్షంలో గోపీనాథ్ ఆచార్యకుకండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బీజేపీ జిల్లాఅధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ గెలుపు ఖాయమైందన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉందని అన్నారు. అందులో భాగంగానే బత్తిని మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో 13వ వార్డుకు చెందిన వ్యాపారవేత్త గోపీనాథ్ ఆచార్య పార్టీలో చేరడం బీజేపీకి మరింత బలాన్ని చేకూర్చిందని పేర్కొన్నారు. 13వ వార్డులో భారతీయ జనతా పార్టీ జెండా ఘనంగా ఎగరవేయడం ఖాయమని, ఈసారి వనపర్తి మున్సిపాలిటీని భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

**నర్వ, జనవరి 23 ప్రభాతవార్త:** నర్వ మండలం మండలంలోని లాంకాల గ్రామానికి చెందిన సుశీల భర్త జకరయ్య కురుమయ్య గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో భాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి తక్షణమే రూ. 4 లక్షలు ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్‌ఓసినీ శుక్రవారం బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన సర్పంచ్



అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**రాజాపూర్, జనవరి23 ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం సింగమ్మగూడ తాండ గ్రామ పంచా యతీ లోని రాయికుంట తాండకి చెందిన సభావత్ పాండు నాయక్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ రాఘవేందర్ నాయక్ మృతికి సంతాపం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5000లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సునిత శ్రీనివాస్ నాయక్, హీర్య నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ నాయక్, యూత్ అధ్యక్షులు గణేష్ నాయక్, డిప్టీ బుగ్య నాయక్, మాజీ డిప్టీ దస్రు నాయక్ , వార్డ్ మెంబర్ నరేష్ నాయక్, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో కర్తవ్య బోద్ దివాస్

**ధన్వాడ, జనవరి 23 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలోని జిల్లా పరిషత్ బాలు ఉన్నత పాఠశాలలో స్వామి వివేకనంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్యోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కర్తవ్య బోధ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కర్ణాకర్, అంజయ్య పాల్గొన్నారు. విద్యార్థులకు స్వామి వివేకానంద, నేతాజీ జీవితాలను వివరించి, వారిని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్, తపస్ జిల్లా బాధ్యులు నరసింహ చారి, సౌభాగ్యలక్ష్మీ , తపస్ ధన్వాడ మండల అధ్యక్షులు సురేష్ బాబు, ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, శ్రీనివాస్, నర్సింగ్‌రాజ్, సుభాషిణి, ఫరీద సుల్తానా, వెంకటమ్మ , పార్వతీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఓటు హక్కును దుర్వినియోగపర్చవద్దు

**వెల్దండ, జనవరి 23 ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కార్తీక్ కుమార్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి జాతీయ రహదారిపై గల వెల్దండ బస్ స్టేజి వరకు ఓటర్లు, విద్యార్థులు, అధికారులు ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి ఓటర్లు విద్యార్థులచే తహసిల్దార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ విష్ణువర్ధన్, డీటీ అలీ, ఎంపీడీఓ సత్యపాల్ రెడ్డి, ఎస్సై కురుమూర్తి, సర్పంచులు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, అరుణ్‌నాయక్, గన్యనాయక్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, కిష్టాల్, పుల్లయ్య, ప్రిన్సిపాల్ శ్రీధర్, హెచ్‌ఎం రవీందర్, ఆర్ ఐ శంకర్ నాయక్, జిపిఓ కిషన్, వెంకటేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

**నారాయణ పేట, జనవరి 23 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా అమీన్‌పూర్ గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ పండితుల ఆధ్వర్యంలో భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఆధ్యాత్మిక, దేశభక్తి వాతావరణం నెలకొంది గ్రామ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. త్వరలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## నియమాలు పాటించాలి : ఎస్సై ఎస్.ఎం.నవీద్




వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కృష్ణ, జనవరి 23 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఎస్.ఎం. నవీద్ ఆధ్వర్యంలో గుడేబల్లూర్ లోని స్నేహ ఫామ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు, ట్రక్ డ్రైవర్లు, యువకులకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగించరాదని సూచించారు. ముఖ్యంగా ట్రక్ డ్రైవర్లు విశ్రాంతి తీసుకున్న తరువాతే వాహనాలు నడపాలని, లోడింగ్ పరిమితులను పాటించాలని తెలిపారు. యువకులు రోడ్డు భద్రతను బాధ్యతగా భావించి, తాము పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడగలమని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, డ్రైవర్లు, యువకులు కృష్ణ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డుల వితరణ

**నవాబుపేట, జనవరి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనమనగండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రామ కాంగ్రెస్ నాయకుడు కాముని పల్లి చంద్రశేఖర్ రెడ్డి సొంత నిధులతో విద్యార్థులకు గ్రామ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది సమక్షంలో స్కూల్‌కు సంబంధించిన ఐడి కార్డులు, టై బెల్టులు అందజేశారు. విద్యార్థులకు ఇంకా ఏదైనా అవసరం ఉన్న వారి దృష్టికి తీసుకువస్తే ఎటువంటి సాయం అయినా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. అనంతరం గ్రామ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తెలుగులక్ష్మయ్య, హమీద్, మహేక్, కోస్గిరాజు, నర్సింలు, రాజు, జమ్మూ బాలయ్య, గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**మాగనూర్, జనవరి 23 ప్రభాతవార్త:** మాగనూర్ మండల కేంద్రంలోని అంగన్వాడి మూడవ సెంటర్లో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండు జనార్ధనమ్మ, ఉప సర్పంచ్ పెద్దింటి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వసంత పంచమి రోజు అక్షరాభ్యాసాలకు విశేష ప్రాధాన్యం ఉంటుందని సరస్వతి చిత్రపటానికి పూజలు చేసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడి టీచర్లు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

● మహబూబ్‌గర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కోయిలకొండ జనవరి23, ప్రభాతవార్త;** వేసవి కాలం సమీస్తుండడంతో తాగు నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం తాగు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలో భాగముగా జిల్లా కలెక్టర్ కోయిల్ కొండ మండలంలోని రాంకొండ గుట్ట సమీపంలో నిర్మించినటువంటి 19 ఎమ్ఎల్‌డి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పరిశీలించారు. నీటి శుద్ధి జరిగే విధానం, గ్రామాలకు త్రాగు నీరు సరఫరా చేసే విధానం పరిశీలించి సంతృప్తి ఆమె వ్యక్తం చేశారు. అలాగే 19 ఎమ్ఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి సరఫరా అవుతున్న గ్రామాలలో ఒకటైన జమలాపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రామస్తులతో మంచి నీరు సరిగ్గా వస్తున్నదా?, టాంకులు శుభ్రము చేస్తున్నారా? బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నారా? అని ప్రశ్నించి వారి చెప్పిన సమాదానములకు సంతృప్తి వ్యక్తం చేశారు. విడబ్ల్యూఎస్‌సి చైర్మన్, సభ్యులతో నీటి సరఫరాకు సంబందించిన అంశములను ఆమె చర్చించారు. గ్రామ పంచాయితీ వారు నీటి సరఫరాకు సంబందించి నిర్వహణ చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తోపాటు మిషన్ భగీరథ ఎస్. ఈ. జగన్మోహన్, మిషన్ భగీరథ ఈ ఈ. (గ్రిడ్ ) శ్రీనివాస్, ఈ ఈ. (ఇంట్రా) జయబాయి, జమలాపురం గ్రామసర్పంచ్ సంధ్యా రాణి, మిషన్ భగీరథ డీఈఈ / ఏఈఈలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీవారి కల్యాణ మహోత్సవం



కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న వేద బ్రాహ్మణులు

**బిజినేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** పాలెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవారి కల్యాణోత్సవం కన్నుల పండువగా సాగింది. గ్రామస్థుల ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను అలంకరించి, పుష్పాలతో అలంకరించిన మండపంలో దేవస్థాన ప్రధాన అర్చకులు వేదమంత్రో చరణాల మధ్య శాస్రోక్తంగా కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణంలో విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యావచనం, మధుపర్కం, మంగళాష్టకాలు, కన్యాదానం, జీలకర బెల్లం, మహసంకల్ప పఠనం, మాంగల్య ధారణ, తలం బ్రాలు, నీరాజన మంత్రపుష్పాలను శాస్రోక్తంగా జరిపారు. కళ్యాణం ఆద్యంతం గోవింద నామస్మరణతో కల్యాణ మహో త్సవం ఆద్యంతం చూడ రెండు కన్నులు చాలవు అన్నట్లుగా వైభవంగా చేపట్టారు. కల్యాణంలో వందలాదిమంది భక్తులు పాల్గొన్నారు. శ్రీవారి కల్యాణం సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మికత నెలకొంది. ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్‌రెడ్డి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోనాసి రామకృష్ణ, మాజీఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాసులు ,ఆలయ చైర్మన్ విష్ణుమూర్తి, వస్పరి శివుడు, సురేందర్ మధుసూదన్ బాలస్వామి, కురుమయ్య, జాకీర్ హుస్సేన్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

●అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా చర్యలు : ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన దృశ్యం

**నవాబ్ పేట, జనవరి 23 ప్రభాతవార్త:** నవాబుపేట మండల పరిధిలోని కారుకొండ కొండాపూర్ నవాబుపేట గ్రామాలలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. నవాబ్‌పేట్ మండల పరిధిలోని కారుకొండలో భవిత సెంటర్‌ని, నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ పరిపాలన మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామాల వారీగా లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులతో పాటు కారుకొండ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమయం వృథా చేయొద్దు

ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకం : ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి



పూర్వ విద్యార్థులను సన్మానించిన దృశ్యం

**దేవరకద్ర, జనవరి 23 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల లో బాగా చదివి ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలని దేవరకద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి విద్యార్థినిలకు సూచించారు. శుక్రవారం దేవరకద్ర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వసంత పంచమి, పేరెంట్స్, టీచర్స్ ,మీటింగ్ లో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైనదని ప్రిన్సిపాల్ ఊర్మిళాదేవి పేర్కొన్నారు. పరీక్షలకు నెల సమయం ఉందని, విద్యార్థినిలు టెన్షన్ లేకుండా ఆత్మ విశ్వాసంతో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు. 9 ,10వ తరగతి వార్షిక పరీక్షల్లో 90 శాతం, 100 శాతం ఫలితాలు వస్తే, ఇంటర్మీడియట్ వచ్చేవరకు ఉత్తీర్ణత శాతం తగ్గుతుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలలు దిబెస్ట్ అని, మంచి విద్యా అర్హతలు, అనుభవం గలఉపాధ్యాయులు ఉన్నారని, మంచిగా చదివి పరీక్షలు రాయండి అని అన్నారు. తమ లక్ష్యం కు పేదరికం ఆర్థిక పరిస్థితి అడ్డు కాకూడదు అని అన్నారు. తమ చుట్టూ జరుగుతున్న విషయాలను తెలుసుకునేందుకు ప్రకటనలు, వార్తలు, పత్రికలు చదవడం, జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలని అన్నారు. అనంతరం దేవరకద్రజూనియర్ కళాశాలలోచదివిన వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 కోట్లతో మద్దూర్‌లో పట్టణాభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మద్దూర్, జనవరి23 ప్రభాతవార్త:** మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణాభివృద్ధిని మరింత వేగవంతం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నారు. నగరాభివృద్ధి పథకం కింద మొత్తం రూ. 50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు కీలక పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీ. శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా రూ. 35 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (యూజీడీ) పనులు చేపట్టనుండగా, మరో రూ. 15 కోట్లతో త్రాగునీటి సరఫరా, నీటి సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు. ఈ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడటంతో పాటు ప్రజలకు శుద్ధమైన త్రాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎనుముల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన మధ్యాహ్నం 1.00 గంటలకు మద్దూర్ పట్టణంలోని బరిమ మజీద్ సమీపంలో మధ్యాహ్నం 1.30 గంటలకు రేణివట్ల గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, జనవరి 23 ప్రభాతవార్త:** దివ్యాంగులకు, వయోవృద్ధులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సిడిపిఓ కార్యాలయం వద్ద మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దేవరకద్రనియోజకవర్గానికి సంబంధించి ఆలింకో సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. దివ్యాంగులు సమాజంలో మంచిగాఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా అధ్యక్షులు తెలుగువెంకటేష్, స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభను విజయవంతం చేయండి



మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**మాగనూర్, జనవరి 23 ప్రభాతవార్త:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జాతీయ మహాసభలను ఈనెల 25 నుంచి 28 వరకు హైదరాబాదులో జరిగే సభను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు పుంజానూర్ ఆంజనేయులు, సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ శుక్రవారం ప్రజలను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళా సమాన హక్కులు, విద్యా, బాల్యవిహాలు అరికట్టడం , ఆస్తిహక్కు చట్టం, వరకట్నం వ్యతిరేక చట్టం. అనే ఐపిసి 498 విభాగం తదితరాల సమస్యల కోసం మహాతార పోరాటాలు నిరహించడం జరిగిందన్నారు. మహిళా పై పెరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు , హింస, సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వాకిటి వెంకటయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే. నర్సింలు, పుంజనూర్ పవన్, వార్డు మెంబర్ మంగలి శశిరేఖ, పుంజనూరు శశికళ, అంజమ్మ, ఆశ వర్కర్ కృష్ణవేణి, సరిత, మణెమ్మ, బుచ్చమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో కర్తవ్య బోద్ దివాస్

**మక్తల్ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త:** మక్తల్ లోని వివిధ పాఠశాలలో పాఠశాలలో వివేక్ నేతాజీ జయంతోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్ శాఖ ఆధ్వర్యంలో కర్తవ్య భోద్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు వివేకానంద, నేతాజీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థంగా ఎదుర్కోవడంలో వారి జీవితం ఆదర్శంగా ముందుకు సాగాలని తెలిపారు. దేశం కోసం సాహసంతో జీవించిన మహనీయుల త్యాగాలు స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. తపస్‌మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రాకేష్, వెంకట్‌రాములు, గోవర్ధన్, అనిల్ శివరాజ్, రామాంజనేయులు, రామాంజనేయులు, రాములు, రవీందర్ రెడ్డి, జగదీష్, వెంకటేష్, ఆదం, నాగేశ్వర్ మాధవి, సౌమ్య, పావని, అనురాధ, మౌనిక తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సెమిస్టర్ పరీక్షలు

పర్యవేక్షించిన పియు విసి శ్రీనివాస్



మూడో సెమిస్టర్ పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఉపకులపతి ప్రొ. జిఎన్. శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త:** యూనివర్సిటీ పీజీ కళాశాలలో జరిగినటువంటి పీజీఎంఏ, ఎంఎస్‌సి, యంకామ్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంబీఏ, ఎంసీఏ మూడవ సెమిస్టర్ పరీక్షలను పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ. జిఎన్. శ్రీనివాస్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ఆకాడమిక్ ప్రకారం నిర్వహించాలనిఎలాంటి చూచి రాతకు అవకాశం లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ, యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. డి.మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొ॥ ఈ. రంగప్ప, డా. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థుల క్రమశిక్షణపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం

**మద్దూరు, జనవరి 23 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండలం కొత్తపల్లి భూనీడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పేరెంట్స్–టీచర్ మీటింగ్‌ను నిర్వహించారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, ప్రవర్తనపై తల్లిదండ్రులు–అధ్యాపకుల మధ్య విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్న రాణి మాట్లాడుతూ రాబోయే నెలలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మొబైల్ సెల్‌ఫోన్లు, టీవీలు వంటి వాటికి దూరంగా ఉంచి, చెడు అలవాట్లు, వ్యసనాలకు బానిస పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు పంపాలని, వారి బంగారు భవిష్యత్తుకు ఇప్పుడే బలమైన పునాది వేయాల్సిన సమయమిదేనని ఆమె తెలిపారు. విద్యార్థుల ప్రవర్తన, విద్యా పురోగతిపై తల్లిదండ్రులు–అధ్యాపకులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, భాస్కర్, తిరుపతి, సంజయ్, హేమలత, మల్లేష్, మోహన్ రెడ్డి, రాణి, రషీద్‌తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రుచి రెస్టారెంట్ ఫర్నీచర్ జప్తు

ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లించలేదని మున్సిపల్ సిబ్బంది చర్యలు



రుచి రెస్టారెంట్ ఫర్నీచర్ జప్తు చేస్తున్న అధికారులు

**జడ్చర్ల, జనవరి23 ప్రభాతవార్త:** సకాలంలో ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లించలేదని ఓ రెస్టారెంట్ ఫర్నిచర్ జప్తు చేసిన ఘటన జడ్చర్లలో చోటు చేసుకున్నది. జడ్చర్ల లోనిరుచి ఫ్యామిలి రెస్టారెంట్ నిర్వాహకులు ట్రేడ్ లైసెన్స్ రుసుమును చెల్లించడం లేదని గత 60 రోజులుగా నోటీసులు ఇచ్చినా స్పందించలేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. ఫోన్ ద్వారా ఫీజు రూ. 89,886 రుసుము చెల్లించమని చెప్పినా పట్టించుకోవడం లేదని తెలి పారు. దీనితో శుక్రవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది హోటల్ నుంచి ఫర్నిచర్ ను జప్తు చేశారు. ఫర్నిచర్ తీసుకొచ్చి మున్సిపల్ కార్యాలయంలో ఉంచినట్లు శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపారు. ఆయన వెంట వార్డు ఆఫీసర్లు కూడా ఉన్నారు.

## కోర్టు వ్యవహారాలు పేటలోనే కొనసాగాలి

**నారాయణ పేట, జనవరి 23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలానికి సంబంధించిన కోర్టు వ్యవహారాలను మక్తల్ కోర్టుకు మార్చకుండా నారాయణపేట కోర్టు పరిధిలోనే కొనసాగించాలని ఉట్కూర్ మండల టిఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి కోరం శివారెడ్డి సురేష్ సాయిల్ గౌడ్ రామ్ రెడ్డి ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం న్యాయ సర్కిళ్ల పునర్విభజనలో భాగంగా ఉట్కూర్ మండల కేసులను మక్తల్ కోర్టుకు అనుసంధానించే ఆలోచనలు ఉన్నట్టు తెలిసిన నేపథ్యంలో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉట్కూర్ మండల ప్రజల దైనందిన వ్యవహారాలు, రవాణా సౌకర్యాలు, ప్రభుత్వ కార్యాలయాల సేవలు, పోలీస్ స్టేషన్ పరిధి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తదితర అన్ని సంబంధాలు పేటతోనే కొనసాగుతున్నాయని తెలిపారు. ఉట్కూర్ నుండి మక్తల్ దూరంగా ఉండటం, రవాణా సౌకర్యాలు తక్కువగా ఉండటం వల్ల కేసుల హాజరు, విచారణల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశముందని పేర్కొన్నారు. అలాగే కేసుల నిరంతర కొనసాగింపు కూడా ప్రభావితమవుతుందని అన్నారు తిప్రస్ పల్లె ,అమిన్‌పూర్, బిజ్వార్, బాపూర్, లక్ష్మిపల్లి, నిడుకుర్తి పెద్ద జెట్రం ఆవుసులోనిపల్లి, వల్లంపల్లి, ఓబులాపూర్ గ్రామాలు కూడా నారాయణపేటకు సమీపంలో ఉండి అన్ని అవసరాల కోసం పేటపైనే ఆధారపడుతున్నాయని వివరించారు. అందువల్ల ప్రజల సౌకర్యం, న్యాయ వ్యవస్థసమర్థత దృష్ట్యా ఉట్కూర్ మండలానికి సంబంధించిన కోర్టు వ్యవహారాలను నారాయణపేట కోర్టు పరిధిలోనే కొనసాగించాలని, మక్తల్ కోర్టుకు మార్చవద్దని వినతిపత్రంలో కోరారు.

## జాతీయ ఓటర్ దినోత్సవ కార్యక్రమం

**శ్రీరంగాపూర్, జనవరి 23 ప్రభాతవార్త :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా తహసిల్దార్ రాజు ఎస్సై హిమబిందు, ఎంపీడీవోరవి, నారాయణ కళాశాల ప్రిన్సిపల్ మోజెస్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలనిప్రజాస్వామ్య విలువలను కాపాడాలని జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకల సందర్భంగా ఓటర్ దినోత్సవం పై విద్యార్థుల అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సహదేవుడు, శ్రీహరి, రాజు, కళాశాల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పేరును కొనసాగించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ వికసిత్ భారత్ రోజుగార్,అజీవికామిషన్ (గ్రామిన్) 2025 బిల్లు చట్టం తీసుకురావడం జరిగిందని, ఆ బిల్లును వెంటనే రద్దు చేయాలని, రద్దు చేసేంతవరకు ఆందోళన ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం చట్టం పేరు మార్చడం మాత్మ గాంధీ పేరు తొలగించడంతో దేశంలో ఉన్న ప్రతి ఒక్కరి ని అవమాన పరిచిన వారవుతారని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ పేదల చెమటతో ఉండే చారిత్రాత్మక ఉపాధి చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదని దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని ఆయన ఆ గ్రామ వ్యక్తం చేశారు. ఈ పథకం ఇప్పటికే నిధులు తగ్గించి నిర్వీర్యం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని లేనియెడల పల్లె పల్లెనా ఉపాధి కూలీలతో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ కన్వీనర్ శత్రు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, ఉప్పునుంతల సర్పంచులు చింత గాళ్ళ శ్రీనివాసులు,తాడురుఅలేటి అలివేలమ్మ,ఐకెపి ఎపిఎం పర్వతాలు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గోపి రెడ్డి రమేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చందు నాయక్,జిపిఎ వెంకటేష్,నాయకులు మెడ సాని విజేందర్ రెడ్డి, మల్లయ్య, గోపి రెడ్డి వెంకట్ రెడ్డి, తిరుపతయ్య యాదవ్, నాయకులు, ఉపాధి కూలీలు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అవినీతికి తావు లేకుండా చర్యలు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వివరించారు.గతంలో పథకంలోని లొసుగులు ఆసరాగా అక్రమాలు జరిగేవని, మోడీ సర్కారు తీసుకువచ్చిన మార్పులతో అవినీతికి తావు లేదని రైతు కూలీలకు, రైతులకు వివరించారు. వ్యవసాయ పనులకు ఇబ్బందులు లేకుండా పథకం రూపొందించడం జరిగిందని వివరించారు. పనులు చేసిన తర్వాత 15 రోజులలో కూలీలకు వేతనాలు చెల్లించాలనే నిబంధనతో పారదర్శకత తీసుకువచ్చిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కాంగ్రెస్ పథకం జీరామ్ జీ పథకం పై తప్పుడు ప్రచారం చేసి ప్రజల్లో అపోహలు సృష్టిస్తుందని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు.బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, జిల్లా నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, యువ మోర్చా నాయకుడు తిరుపతి, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నీళ్లు సక్రమంగా వస్తున్నాయా..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఆదేశించారు. శుక్రవారం త్రాగు నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకుగాను ముందస్తు చర్యలో భాగంగా కలెక్టర్ కోయిల్ కొండ మండలంలోని రాంకొండగుట్ట సమీపంలో నిర్మించినటువంటి 19ఎంఎల్‌డి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించారు. నీటి శుద్ధి జరిగే విధానం, గ్రామాలకు తాగునీరు సరఫరా చేసే విధానం పరిశీలించి సంతృప్తి ఆమె వ్యక్తం చేశారు.అలాగే 19 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నుండి సరఫరా అవుతున్న గ్రామాలలో ఒకటైన జమలాపురం గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. గ్రామస్తులతో మంచి నీరు సరిగ్గా వస్తున్నదా?, టాంకులు శుభ్రము చేస్తున్నారా? బ్లీచింగ్ పౌడర్ కలుపుతున్నారా? అని ప్రశ్నించి వారు చెప్పిన సమాధానాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. విడబ్ల్యుఎస్‌సి చైర్మన్ , సభ్యులతో నీటి సరఫరాకు సంబంధించిన అంశాలను ఆమె చర్చించారు. గ్రామ పంచాయితీ వారునీటి సరఫరాకు సంబంధించి నిర్వహణ చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు మిషన్ భగీరథ ఎస్ఈ జగన్మోహన్,మిషన్ భగీరథ ఈఈ (గ్రిడ్) శ్రీనివాస్, ఈఈ(ఇంట్రా) జయబాయి, జమలాపురం గ్రామ సర్పంచ్ సంధ్యా రాణి,మిషన్ భగీరథ డిఈఈ/ఏఈఈలు ఉన్నారు.

## ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సమాజంలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి గర్వంగా బతకడానికి అవకాశం ఉంటుందన్నారు. గద్వాల ప్రాంతానికి అన్ని రంగాల విద్యాసంస్థలు తీసుకరావడం జరుగుతుందనీ, భవిష్యత్తులో ఐఐటి నవోదయ పాఠశాలల వంటివి కూడా తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గద్వాల ప్రాంతంలో ఒక మచ్చ ఉండేదనీ , అక్షరాస్యత లో వెనుకబడిన ప్రాంతంగా రాష్ట్రంలో ఏది అంటే గద్వాల పేరుగా పిలువబడేదన్నారు. ఆ మచ్చను తొలగించాలని నేను ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుండి విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరిగిందన్నారు. మా ప్రాంతంలోని విద్యార్థులు చదువుకోవాలని ఆలోచించడం జరిగిందనీ, గ్రామీణ ప్రాంతంలో విద్యార్థులు కాలేజీ వరకు చదివి చదువును ఆపే వారనీ,అటువంటి వాళ్ళను వారి తల్లిదండ్రులుపెళ్లిళ్లు చేసి పంపించే వారనీ, ఇలాంటి సంఘటనకు జరగకుండ ఆడపిల్లలు కూడా ఉన్నత స్థాయిలో చదువుకోవాలనీ,మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలు కూడా చదువుకోవాలని గద్వాలలో డిగ్రీ కళాశాల జూనియర్ బాలికల కళాశాలను తీసుకోవడం జరిగినదన్నారు. గద్వాల ప్రాంతంలో గురుకుల పాఠ శాలను, ధరూర్ మండలాల్లో డిగ్రీ కాలేజీలు కూడా తీసుకురావడం జరిగింద న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ హృదయ రాజ్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణా రెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, శ్రీను ముదిరాజ్, నాయకులు రిజ్వాన్, సుదర్శన్, గోవింద ధర్మనాయుడు ,గంట రమేష్, రామాంజనేయులు, సంగాల నర్సింహులు, దౌలన్న,షాషా, ప్రిన్సిపల్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూలీల ఆటో బోల్తా..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

తరలించారు. మిగిలిన రాధమ్మ, అంజమ్మ, రేణుక, లలిత, వెంకటమ్మలకు స్థానిక పీహెచ్‌సీలో చికిత్స అందిస్తున్నారు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భోటేమ్మ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్నఎంపీ డీకేఅరుణ ఆసుపత్రి సూపరింటెండెంట్ సంపత్ కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఇదిలా ఉండగా గత వారం రోజులుగా ధన్వాడ ఎస్సై రాజశేఖర్ ఆటోడ్రైవర్లకు పదే పదే భద్రతా సూచనలు ఇస్తూ, అధిక లోడుతో ప్రయాణాలు చేయవద్దని, నిర్లక్ష్యం ప్రాణాలకు ముప్పని హెచ్చరిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ కొందరు డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించక పోవడంపై ఎస్సై రాజశేఖర్ ఘాటుగా స్పందించారు.ఇకపై నిబంధనలు ఉల్లంఘించిన ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ధన్వాడ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

## ఇంటర్ ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఇంటర్మీడియట్ దశ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షలకు నెల సమయం ఉందని,విద్యార్థినిలు టెన్షన్ లేకుండా ఆత్మ విశ్వాసం తో ప్రశాంతంగా పరీక్షలు రాయాలని అన్నారు.9,10 వ తరగతి వార్షిక పరీక్షల్లో 90 శాతం,నూరు శాతం ఫలితాలు వస్తే ఇంటర్మీడియట్ వచ్చే వరకు ఉత్తీర్ణత శాతం తగ్గుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలు "దిబెస్ట్ అని"మంచి విద్యార్హతలు, అనుభవం కల ఉపాధ్యాయులు ఉన్నారని, మంచిగా చదివి పరీక్షలు రాయండి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో చదువు కొని ఎంతో మంది ఐ.ఏ.ఎస్, ఐపిస్ అధికారులుగా పని చేస్తున్నారని తెలిపారు.విద్యార్థులను వారి లక్ష్యం, భవిష్యత్‌లో ఏమవుతారని అని అడిగారు. విద్యార్థినిలు,ఐఏఎస్, డాక్టర్లు, నర్సింగ్ చదువుతామని సమాధానం చెప్పారు. పేరెంట్స్ టీచర్ సమావేశాల ద్వారా విద్యార్థినుల విద్యా ప్రగతి, పాఠ్యాంశాల అవగాహన, పిల్లలకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు తెలుసుకునే అవకాశం కలుగుతుందని కలెక్టర్ అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్కబలాలు, బలహీనతలను తల్లిదండ్రులకు వివరించడంతో,పిల్లల మానసిక,శారీరక,విద్యాఅభి వృద్ధికి అవసరమైన సరిదిద్దు చర్యలు తీసుకోవచ్చని ఆమె తెలిపారు.జిల్లా ఇంటర్మీడియట్ విద్యఅధికారి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు కౌసర్ జహాన్, ఉపాధ్యాయులు,పూర్వవిద్యార్థులు,తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**● మంత్రి వాకిటి శ్రీహరి**



మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

**నారాయణపేట, జనవరి 23 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026లో భాగంగా నిర్వహించిన సురక్షితంగా చేరండి ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడా, పశు సంవర్ధక, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి రోజు సుమారు 3 వేల కొత్త వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయని, అదే సమయంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా పెరుగుతోందని తెలిపారు. ఎక్కువగా ప్రమాదాలు నిరక్ష్యం, అజాగ్రత్త వల్లే జరుగుతున్నాయని పేర్కొన్నారు.అజాగ్రత్తగా వాహనాలు నడిపి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా కుటుంబాలను కూడా దుఃఖంలోకి నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 18 ఏళ్లు నిండకముందే యువకులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం ఆందోళనకరమని అన్నారు. సినీనటుడు బాబు మోహన్ తన కుమారుడిని రోడ్డు ప్రమాదంలో కోల్పోయి నిత్యం బాధపడుతున్నాడని,అలాగే కోట శ్రీనివాసరావు,మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,అజహరుద్దీన్‌ల కుమారులు కూడా ప్రమాదాల్లో మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. కోట్ల ఆస్తి ఉన్నా ప్రాణం పోతే అంతా వృథా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. వాహనాల స్పీడోమీటర్లపై అమ్మ-నాన్న" స్టికర్లు అంటించాలని అధికారులకు సూచించారు. సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని రోడ్లపై ప్రయాణించే ట్రాక్టర్లు, ఎద్దు బండ్లకు రేడియం స్టికర్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని రవాణా, పోలీస్ అధికారులను ఆదేశించారు. మలుపుల వద్ద ఇండికేటర్లు తప్పనిసరిగా వాడాలని వాహనదారులకు సూచించారు.రోడ్డు ప్రమాదం జరిగితే క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి చేర్చాలని పిలుపునిచ్చారు. ప్రమాదానికి గురైన వారినిగంటలోపు ఆసుపత్రికి చేర్చితే ప్రశంసా పత్రంతో పాటు రూ.5 వేల నగదు బహుమతి ఇస్తామని తెలిపారు. ప్రమాదంలోఉన్నవారికి సహాయం చేయకపోతే జీవితానికి అర్థం లేదన్నారు. తాను కూడా ప్రయాణంలో ప్రమాదం కనిపిస్తే ఎంత పని ఉన్నా ముందుగాసహాయం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ వినీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ విజయ్, డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పార్టీలకతీతంగా పని చేద్దాం

**● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



శిక్షణను పొందిన సర్పంచులకి ధృవపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, జనవరి23 ప్రభాతవార్త :** గ్రామాలలోని ప్రజలందరూ తమకు సమానమేనని పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలలో సర్వోతోముఖాభివృద్ధి సాధించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. గత ఐదు రోజులుగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘణపురం, పెద్దమందడి, కొత్తకోట, మదనాపురం, అమరచింత, ఆత్మకూర్, గోపాల్‌పేట మండలం సంబంధించిన 133 మంది సర్పంచులకు వనపర్తి శివారులోని (వైటిసి) యూత్ ట్రైనింగ్ సెంటర్లో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి శుక్రవారం ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.గ్రామాల్లో నెలకొనే పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాట్లు, మురికి కాలువలో ఏర్పాటు పరిశుభ్రత, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, లాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన సూచించారు.గ్రామాల్లో చేపట్టే ప్రతి పనిలో వార్డు సభ్యులను భాగస్వాములు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామ వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయిలోని ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు నిల్వ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచులు లేదని ఆయన పేర్కొన్నారు.రైతులకు సంబంధించి భీమాకు కావలసిన వివరాలను ప్రతి ఒక్కరి పొందుపరచాలని వ్యక్తికి ఏదైనా జరిగినప్పుడు మాత్రమే మనం హడావిడిగా అన్ని పత్రాలను జమ చేసేందుకు ఇబ్బంది పడకుండా ముందుగానే భీమాకు సంబంధించిన వివరాలన్నింటినీ సంబంధిత శాఖ అధికారులతో పొందుపరిచేలా చూడాలన్నారు. సర్పంచులకు గౌరవ వేతనం పెంపు విషయంలోనూ, సర్పంచు పదవీ కాలం ముగిసిన తర్వాత వారికి పింఛన్ ఏర్పాటు చేయించేందుకు సైతం ఉన్న మీ అభ్యర్థనను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అనంతరం శిక్షణను పొందిన సర్పంచులందరికి ఎమ్మెల్యే ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, డిఎల్‌పిఓ రఘునాథ్‌రెడ్డి, డిపిఓ చక్రవర్తి, డిఆర్‌డిఓ, డిఓటి రాజు ఆయా మండలాల ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ సేవలలో మేము సైతం భాగస్వామ్యలవుతాం

**-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**



వాసవి క్లబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా కొనసాగుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో మేముసైతం భాగస్వామ్యలవుతామని నాగర్‌కర్నూల్ శాసనసభ సభ్యులు కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ వాసవి క్లబ్, వనిత క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్లబ్ ద్వారా అందుతున్న సేవలను తెలుసుకొని రాబోయే రోజులలో చేపట్టే కార్యక్రమాలలో మా వంతు భాగస్వామ్యలవుతామని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ వి 108 ఏ గవర్నర్ కల్మిచర్ల రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన వాసవి క్లబ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో సేవా కార్యక్రమాలు అందించడంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇటీవలే సైనికుల సంక్షేమ నిధికి 20 లక్షల రూపాయలు అందించి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రశంస అందుకున్న చరిత్ర తమది అన్నారు. రాబోయే రోజులలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని నాగర్‌కర్నూల్ ప్రాంతంలో చేపట్టాలని గవర్నర్ రమేష్ నూతన కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి విశ్వనాథ్ నగేష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వాసవి క్లబ్, వనితో క్లబ్ అధ్యక్షులుగా సంబు శ్రీనివాసులు అపర్ణ, కార్యదర్శులుగా సబ్బు పాండు అనిత, కోశాధికారులుగా ఆకుతోట నాగరాజు ఆకుతోట స్వాతి వారి కార్యవర్గంతో గవర్నర్ కల్మిచర్ల రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు.2026 సంవత్సరంలో కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించాలని రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు మల్టీపుల్ హాకీం రాజేష్, ఇంటర్ నేషనల్ డైరెక్టర్ మిడిదొడ్డి రాధాకృష్ణ, వలకొండ చంద్ర శేఖర్, కార్యదర్శి సర్వీసెస్ బాదం శివకుమార్, డిస్టిక్ క్యాబినెట్ ట్రెజరర్ చిదిరే శ్రీనివాస్, వైస్ గవర్నర్ ప్రవీణ్, డిస్టిక్ ఇన్చార్జిలు, బాలాజీ, వాసా రమేష్, వాసా రాఘవేందర్, కొందండరాములు, శివ్వ జగదీశ్వర్, వీరబొమ్మ సురేష్, డిస్టిక్ట్ జాయింట్ సెక్రటరీలు చిగుళ్ళ పల్లి రమణ, బాదం నరేందర్, గంధం ప్రసాద్, డిస్టిక్ కోఆర్డి నేటర్ లక్ష్మణ స్వామి, డివి నారాయణ, జోన్ చైర్మన్ అర్థం సాయికృష్ణ, లలిత మహిళలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**● జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్ రెడ్డి**



గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**రాజాపూర్, జనవరి23 ప్రభాతవార్త:** నిరుపేదలకు సొంతింటి కల సాకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల నెరవేరాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యమని పేర్కొన్నారు. గృహప్రవేశానికి విచ్చేసినఎమ్మెల్యేకు లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బంగారి సంతోషను ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గృహ ప్రవేశం చేస్తుండగా అక్కడికి పిలవలేదని, ఒక మహిళా సర్పంచ్‌గా తమకు అవమానం జరిగిందని తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ బంగారి సంతోష ఆవేదన వ్యక్తం చేశారు.

### *అగ్నిప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ..*

రాజాపూర్ మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన దురదృష్టకర అగ్నిప్రమాదంలో కాకర్లాల ఆంజనేయులు నిర్వహిస్తున్న పంక్చర్ షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూసి దిగ్భ్రాంతికి గురైనట్లు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హుటాహుటిగా సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాద పరిస్థితులను పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ధైర్యంచెప్పారు. బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థికసాయం అందజేశారు.సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**నారాయణ పేట, జనవరి 23 ప్రభాతవార్త :** నారాయణ పేట పట్టణ కేంద్రంలో వసంత పంచమి శుభ పర్వదినాన్ని పురస్కరించుకుని శక్తిపీఠం ఆధ్వర్యంలో శ్రీ శార దాంబ కళ్యాణ మండపంలో శుక్రవారం ఉదయం సామూహిక అక్షరాభ్యాస కార్య క్రమం భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. విద్యాదేవి సరస్వతీ అమ్మవారి కటాక్షం పొందాలని తల్లిదండ్రులు తమ చిన్నారులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది కృష్ణ యజుర్వేద స్మార్త పండితులు ఉట్కూర్ విభావసు పురోహిత్, గంగాపురం రామకృష్ణ శర్మ, చాగాపురం చంద్రకాంత్ శర్మల పవిత్ర చేతుల మీదుగా వేదమంత్రాల నడుమ అక్షరాభ్యాసం నిర్వహించారు అనేకమంది భక్తులు, తల్లిదండ్రులు, చిన్నారులు, సేవాదారులు పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది. శక్తిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అక్షరాభ్యాస మహోత్సవం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం నింపి, విద్యారంభానికి శుభసూచకంగా నిలిచింది.

**దేవరకద్ర,జనవరి 23 ప్రభాతవార్త:** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకద్ర మండల కేంద్రంలోని డోకూరు సమీ పంలో గల తపోవన్ పాఠశాలలో ఘనంగా సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. తపోవన్ పాఠశాల ప్రిన్సిపల్ నిరంజన్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రయ్య,నరసింహులు,రవి, శ్రీనివాసులు,ఇగ్బాల్‌పాషా, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమా,సబిహ బేగం, పావని,అనిత, భవాని,స్వప్న, శిరీష,కరిష్మా, మౌనిక,లత, గౌతమి, భార్గవి, సరిత, పాల్గొన్నారు.

**శ్రీరంగాపూర్, జనవరి23 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని రెండవ అంగన్‌వాడి సెంటర్లో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా సర్పంచ్ మద్దిలేటి ఉప సర్పంచ్ కళ్యాణి కారికాజా, అంగన్‌వాడి సూపర్‌వైజర్ వినోద పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సహదేవుడుఅంగన్‌వాడి టీచర్లు కైసర్ బేగం,కవిత, శాంతాబాయి, మంజుల రాణి, రాధ, ఆశ వర్కర్ కల్పన,ఆయాలు, చిన్నారులు వారి తల్లులు పాల్గొన్నారు.

**దామరగిద్ద, జనవరి 23 ప్రభాతవార్త:** వసంత పంచమి పర్వదినం సందర్భంగా దామరగిద్ద మండల కేంద్రంలోని రెయిన్‌బో పాఠశాలలో శుక్రవారం సాముహిక అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతి శ్రీ సిద్ధిలింగ మహాస్వాములు పాల్గొన్నారు. మంత్రోచ్చారణలతో భక్తి శ్రద్ధలతో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేందర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, మాణిక్, నరసింహారాజు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్, ఎస్సైలు

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీరంగాపూర్, జనవరి 23 ప్రభాతవార్త:** శుక్రవారం శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, ఆర్ఐ రాధాకృష్ణ శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు, ఏఎస్ఐ మన్యపురెడ్డి చేతులమీదుగా వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు, ఎస్సై హిమబిందులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**-భూత్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ గుప్త**

**భూత్పూర్,జనవరి 23, ప్రభాతవార్త:** రాబోయే పరీక్షల్లో కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని భూత్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌భాస్కర్ గుప్త అన్నారు.శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన విద్యార్థులు,అధ్యాపకులు,విద్యార్థుల తల్లి తండ్రుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లి తండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని సూచించారు. విద్యార్థులు వారి తల్లితండ్రుల పడుతున్న శ్రమను గుర్తించి క్రమశిక్షణతో మెలుగుతూ కష్టపడి చదువులూ వారి జీవితంలో ఉన్నత శిఖరాగ్రాలను చేరుకోవాలని ప్రిన్సిపాల్ విజయ్‌భాస్కర్‌గుప్త కోరారు.

## షార్ట్ ఫిల్మ్ పోటిలో సూరపూర్ గ్రామవాసికి ప్రథమ బహుమతి

**లింగాల, జనవరి 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి షార్ట్ ఫిల్మ్ పోటిలో లింగాల మండలంలోని సూరపూర్ గ్రామానికి చెందిన అతినారపు సాయి సాగర్ ప్రథమ బహుమతి దక్కించుకున్నారు. సాయి సాగర్ వనపర్తి జిల్లాలోని ఎస్ డిఎంలా కాలేజీలో ఎల్.ఎల్.బి మూడవ సంవత్సరం చదువుతున్నారు. న్యాయ విద్యార్దిగా ఉంటూనే, సామాజిక అంశాలపై ప్రజలకు అవగా హన కల్పించాలనే సదుద్దేశంతో ఆయన రూపొందించిన షార్ట్ ఫిల్మ్ న్యాయ నిర్ణేతల ప్రశంసలు పొందింది.

## వంద శాతం ఉద్యోగాల కల్పనే లక్ష్యం

జెపిఎన్‌సిఈ కళాశాల చైర్మన్ రవికుమార్



మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ రవికుమార్

**మహబూబ్‌నగర్, జనవరి23 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జయ ప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో వంద శాతం అడ్మిషన్లు, వంద శాతం ఉద్యోగాల కల్పనే తమ లక్ష్యమని జెపిఎన్సీఈ కళాశాల చైర్మన్ కెఎస్.రవికుమార్ అన్నారు.తరంగ్ పేరుతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆట, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు సంపూర్ణ వ్యక్తిత్వానికి దోహదపడి, వారిలో దాగి ఉన్న కళలను వెలికితీసి ప్రదర్శించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. కళాశాలలో అందుబాటులో ఉన్న టిసీఎస్ ఐయాన్, ఐబిఎం ఎన్ఎక్సటి శిక్షణ ద్వారా లక్ష్యసాధన సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం తమ కాలేజీలో సీఈసీ పూర్తి చేసిజర్మనీలో పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ ఇంజనీర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. కృష్ణమూర్తి, పరీక్షల నిర్వాహణాధికారి కోటల సందీప్ కుమార్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులను అడ్డుకున్న పోలీసులు

**జడ్చర్ల, జనవరి23 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిట్ విచారణకు హాజరవుతున్న నేపథ్యంలో హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ కక్ష పూరిత ధోరణితోనే సిట్ పేరుతో విచారణ చేపడుతుందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ డైవర్షన్‌పాలిటిక్స్ చేస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ తరలిన వారిలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, మాజీ ఎంపీపీ లక్ష్మీ శంకర్‌నాయక్, మాజీముడా డైరెక్టర్ శ్రీకాంత్, కౌన్సిలర్ నవనీత కొండల్ ,కరాటేశ్రీను,కార్మిక విభాగంనియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, నిరంజన్ బాబా, నిజమొద్దిన్ బాబా ఉన్నారు.

## తల్లిదండ్రుల సహకారమే విద్యార్థుల విజయానికి బలం

**కల్వకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త:** తల్లిదండ్రుల సహకారమే విద్యార్థుల విజయానికి బలమని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల అధ్యాపకుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సుగుణమ్మ, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభం

**నర్వ, జనవరి 23 ప్రభాతవార్త:** నర్వ మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో డ్రైనేజీ పనులను నర్వ గ్రామ సర్పంచ్ టి. హన్మంతు రెడ్డి కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మంత్రి వాకిటి శ్రీహరి రూ. 20 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ కింద డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ డి.అజయ్, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి.కృష్ణారెడ్డి,డా.శంకర్,వార్డు సభ్యులు ఎం.కురు మూర్తి, ఎం.హనుమంతు,పంచాయతీ సెక్రెటరీ బుచ్చారెడ్డి, గ్రామస్తులు ఎండి ఫజల్,రఫిక్ ఎం.నర్సింలు,వి.శ్రీనివాసులు,టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక బైరాపూర్ సైదులు దర్గా గంధోత్సవం

**-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**వెల్దండ, జనవరి 23 ప్రభాత వార్త:** మత సామరస్యానికి ప్రతీకగా బైరాపూర్ సైదులు దర్గా నిలుస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు కలిసి మెలిసి పండుగలు, జాతరలు, ఉర్సు ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సైదులు దర్గా ఉర్సు జాతర గంధోత్సవం ఉత్సవాలకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దర్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం దర్గా కమిటీ సభ్యులు,గ్రామస్తులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డినిఘనంగా సన్మానించారు. గతంలో సైదులు దర్గాఆవరణలో చేపట్టిన మొత్తం రేకుల షెడ్డు నిర్మాణం భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉందని, దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు గుర్తు చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దర్గా నిర్వాహకులు, గ్రామస్తులు పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.